# యువతకు ఆదర్శం కేటీఆర్

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- గంగాధర మండలం మధురానగర్, బూరుగుపల్లిలో అమాత్యుడి పుట్టిన రోజు వేడుకలు



బూరుగుపల్లిలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, జూలై 24: రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొనియాడారు. మంత్రి కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకొని మండలంలోని బూరుగుపల్లి, మధురానగర్‌లో సోమవారం ఆయన మొక్కలు నాటారు. మధురానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని సాధిస్తోందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు దూలం బాలాగౌడ్, వెలిచాల తిర్మల్‌రావు, కొండగట్టు దేవస్థానం బోర్డు డైరెక్టర్ పుల్కం నర్సయ్య, ఆర్బీఎస్ మండల కో-ఆర్డినేటర్ పుల్కం గంగన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లోకిని ఎల్లయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, వైస్ చైర్మన్లు వేముల భాస్కర్, సామంతుల శ్రీనివాస్, సర్పంచులు వేముల లావణ్య-అంజి, మడ్లపెల్లి గంగాధర్, వేముల దామోదర్, కంకణాల విజేందర్‌రెడ్డి, ముక్కెర మల్లేశం, కొంకటి శంకర్, రాసూరి మల్లేశం, ఎంపీటీసీలు కోలపురం లక్ష్మణ్, అట్ల రాజిరెడ్డి, ద్యావ మధుసూదన్‌రెడ్డి, నాయకులు ఆకుల మధుసూదన్, రామిడి సురేందర్, దూలం శంకర్‌గౌడ్, అట్ల శేఖర్‌రెడ్డి, అలువాల తిరుపతి, పంజాల ఆంజనేయులు, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, తడిగొప్పుల రమేశ్, గడ్డం స్వామి, వడ్లూరి ఆదిమల్లు, దోమకొండ మల్లయ్య, గంగాధర కుమార్, తాళ్ల సురేశ్, పెంచాల చందు, గుండవేణి తిరుపతి, సుంకె అనిల్, మామిడిపెల్లి అఖిల్, ఇరుగురాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సహకారం అందిస్తాం

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- జమ్మికుంటలో దళితబంధు యూనిట్లు పరిశీలన



లబ్ధిదారులను యూనిట్ వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

జమ్మికుంట(హుజూరాబాద్‌టౌన్), జూలై 24: దళితబంధు లబ్ధిదారుల వ్యాపారాభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నట్లు కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. జమ్మికుంటలో దళితబంధు లబ్ధిదారులు ఏర్పాటు చేసిన యూనిట్లను సోమవారం ఆయన హుజూరాబాద్ ఆర్డీవో, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి యూనిట్లు ద్వారా వస్తున్న లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యాపారాభివృద్ధికి కావాల్సిన సహకారం అందిస్తానని తెలిపారు. లబ్ధిదారులు ముడిసరుకును నేరుగా సంస్థ నుంచి కొనుగోలు చేయడం, షాపుల నిర్వహణకు కావాల్సిన అనుమతులను ఇప్పించడంలో పూర్తి సహకారాలను అందిస్తానని చెప్పారు. రెండో విడుత వచ్చే మొత్తాన్ని వెంటనే లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దళితబంధు ద్వారా ప్రారంభించిన ప్రతి యూనిట్ విజయవంతమై నిన్నటి వరకు కూలీలుగా ఒకరి వద్ద పనిచేసిన వారు ఇప్పుడు ఉత్తమ వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలో నియమించిన క్లస్టర్ అధికారుల ద్వారా దళితబంధు లబ్ధిదారులను ఉత్తమ వ్యాపారవేత్తలుగా ఎదిగేలా వారికి కావాల్సిన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఆర్డీవో హరిసింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు సురేశ్, నాగార్జున, నెహ్రూ యువకేంద్రం, యువజనాధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలపై సత్వరమే స్పందించాలి

కలెక్టరేట్, జూలై 24: ప్రజావాణిలో వచ్చే అర్జీలపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి, అర్జీదారులకు న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె 228 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పరిష్కారం లభించకపోవడంతో జిల్లా కేంద్రానికి వచ్చి, వారి వారి సమస్యలపై దరఖాస్తులు అందజేస్తున్నారని, వీటిని కూలంకషంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కరీంనగర్ నగర పాలక సంస్థలో 33, జిల్లా పంచాయతీ శాఖలో 24, మానకొండూర్ తహసీల్ కార్యాలయంలో 11, హుజూరాబాద్ తహసీల్ కార్యాలయంలో 10, గంగాధర తహసీల్ కార్యాలయంలో 10, తిమ్మాపూర్‌లో 9, కొత్తపల్లి, శంకరపట్నం తహసీల్ కార్యాలయాల్లో ఏడు చొప్పున, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో 9 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మిగతావి వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఫిర్యాదులుగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంయుక్త కలెక్టర్ లెనిన్ వాత్సల్ టొప్పో, ఆర్డీవో మహేశ్వర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఇతర అధికారులు

# విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న నరేందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, జూలై 24: జాతీయ ఆస్ట్రానమి, సైన్స్ ఒలింపియాడ్ నవార్స్ ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నాసోలో అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు మహ్మద్ తల్హాఅనన్, ప్రహాన్ మోహన్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ వీ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తపల్లిలోని ఈ-టెక్నో పాఠశాలలో సోమవారం ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



సోమేశ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న జిల్లా టీఎన్జీవోస్ నాయకులు

# సోమేశ్‌కుమార్‌ను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

కొత్తపల్లి, జూలై 24: మాజీ సీఎస్, సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్‌కుమార్‌ను జిల్లా టీఎన్జీవోస్ నాయకులు సోమవారం సత్కరించారు. వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శననానికి వచ్చిన ఆయనను జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, నాయకులు సుద్దాల రాజయ్యగౌడ్, ముప్పిడి కిరణ్‌కుమార్, రాగి శ్రీనివాస్, గంగారపు రమేశ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, తమ్మిశెట్టి నాగరాజ్, శ్రీరాములు, శంకర్, కరుణాకర్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు పాదపూజోత్సవం




మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావు

కమాన్‌చౌరస్తా, జూలై 24: జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని నందిని, వాల్మీకి విద్యాసంస్థల ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు పాదపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, ప్రపంచంలో అత్యంత విలువైన వ్యక్తులు తల్లిదండ్రులని చెప్పారు. తల్లిదండ్రులను ఎల్లవేళలా గౌరవిస్తూ ప్రేమాభిమానాలతో వారిని భగవత్ స్వరూపులుగా కొలవాలన్నారు. అనంతరం శాతవాహన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో యాదగిరి శేఖర్ రావు, గుర్రం మధుసూదన్ రెడ్డి, కోట సత్యం ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. 60 మందికి పైగా పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఏరుకుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, గిరిజన సంఘం నాయకులు రవి నాయక్, సుమన్‌నాయక్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

# నవీన్ మిట్టల్‌ను కలిసిన అధ్యాపకులు



నవీన్ మిట్టల్‌కు మొక్క అందజేస్తున్న అధ్యాపకులు

కమాన్‌చౌరస్తా, జూలై 24: జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ అధ్యాపకుల జేఏసీ చైర్మన్ సీహెచ్ కనక చంద్రం ఆధ్వర్యంలో ఇంటర్మీడియేట్ కమిషనర్ నవీన్ మిట్టల్‌ను చరిత్ర విభాగం జూనియర్ అధ్యాపకులు కలిసినట్లు చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోతరవేణి తిరుపతి తెలిపారు. ఆధునిక అవకాశాలకు అనుగుణంగా ఇంటర్ హెచ్ఈసీ కోర్సును నవీకరణ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నవీన్ మిట్టల్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఇక్కడ చరిత్ర పరిరక్షణ సమితి సభ్యులు రాంచంద్రయ్య, మంగ్యా నాయక్, సీతారామయ్య, డాక్టర్ వరూధిని, ప్రణిత, వందన తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

# ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి, జూలై 24: వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై మండలంలోని వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.